క్లుప్తంగా

వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం



చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ దీక్షితారాణి

తెర్లాం: చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా వారు వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి దీక్షితారాణి అన్నారు. స్థానిక సచివాలయం-1లో బుధవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల ఎత్తు, బరువు పరిశీలించి వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పిల్లలకు ఏయే సమయాల్లో వేయించాల్సిన టీకాలను ఆయా సమయాల్లో వేయించాలని తల్లులకు సూచించారు. ఏఎన్ఎం ప్రశాంతి, అంగన్‌వాడీ కార్యకర్త వై.శ్రీదేవి, ఆశ వర్కర్లు సేవలందించారు.

రూ.5 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



గ్రావెల్ రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్, కార్యదర్శి తదితరులు

రాజాం సిటీ: మండల పరిధి నందబలగ పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. స్థానిక మధ్యవీధిలో జరుగుతున్న గ్రావెల్ పనులను సర్పంచ్ కొర్ను ఈశ్వరరావు, కార్యదర్శి జి.రామకృష్ణారావు బుధవారం పరిశీలించారు. ఇటీవల జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రోడ్డు నిర్మించాలని కోరుతూ స్థానికులు ఎమ్మెల్యే జోగులుకు వినతిపత్రం ఇచ్చారు. సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వారు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంతో పాటు పనులు వేగవంతం చేశారు.

కాశీనాయుడుకు సత్కారం



డాక్టర్ కాశీనాయుడును సత్కరిస్తున్న మజ్జి శ్రీనివాసరావు, శంబంగి

బొబ్బిలి రూరల్: వైఎస్సార్‌సీపీ వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ బొత్స కాశీనాయుడును స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు బుధవారం సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తూముల భాస్కరరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, టి.దామోదరరావు పాల్గొన్నారు.

పెంటలో డ్రోన్ సర్వే

బొబ్బిలి రూరల్: మండలంలో పెంట గ్రామంలో ఆర్ఎస్‌డీటీ జి.అప్పయ్య బుధవారం డ్రోన్ సర్వేని ప్రారంభించారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేకి రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. సర్వేకి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్న వాటిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మి అప్పలనాయుడు, ఎంపీటీసీ కర్రి చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించాలి



ఆమిటి పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ

తెర్లాం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ సురక్షితమైన తాగునీరు అందించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. మండలంలోని ఆమిటి ప్రాథమికోన్నత పాఠశాలను, గ్రామ సచివాలయాన్ని, జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను, ఉపాధిహామీ పథకం పనులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న ఆర్‌ఓ ప్లాంట్‌ను పరిశీలించి సక్రమంగా పనిచేస్తుందా, లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు, ప్రభుత్వ పథకాల అమలు తీరును పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులకు వద్దకు వెళ్లి మస్తర్లు పరిశీలించారు. రూ.257లు వేతనం వచ్చేలా కొలతల ప్రకారం రెండు పూటలా పనులు చేయాలని వేతనదారులకు సూచించారు. జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేసి, సామూహిక గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని లబ్ధిదారులను కోరారు.

చిన్నమ్మా.. కరుణించమ్మా..

- ఘనంగా చిన్నమ్మతల్లి అనుపోత్సవం
- భక్తిశ్రద్ధలతో భక్తుల పూజలు



రామభద్రపురం: అనుపోత్సవంలో పాల్గొన్న భక్తులు



రామభద్రపురం: చిన్నమ్మతల్లి అమ్మవారి అనుపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



బొబ్బిలి: పూజలందుకుంటున్న సిర్లి ఎల్లమ్మ



బొబ్బిలి రూరల్: జాతర ప్రాంతం, అమ్మవారి గుడిని పరిశీలిస్తున్న జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



బొబ్బిలి రూరల్: రథం వద్ద ఎంపీ బెల్లానచంద్రశేఖర్

రామభద్రపురం: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి చిన్నమ్మతల్లి అమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి బుధవారం ఉదయం 12 గంటల వరకు అమ్మవారిని తిరువీధి నిర్వహించారు. అనంతరం వసంతులవీధి రామమందిరం వద్ద అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అంజిలరథోత్సవం అనంతరం పలు సాంస్కృతిక కార్యాక్రమాలతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో గుడి వద్దకు సాగనంపారు. గుడి వద్ద భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, పసుపు,కుంకుమ, గాజులు, చీరలు సమర్పించారు. కోళ్లు, పోట్టేళ్లను చూపించి మొక్కులు చెల్లించారు. చిన్నమ్మా.. చల్లంగ చూడమ్మా.., పాడిపంటలు సమృద్ధిగా పండేలా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండేలా దీవించమ్మా అని కోరుకున్నారు. అనుపోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన పోలమ్మతల్లి సంబరాలు

బొబ్బిలి రూరల్: మండలంలో పారాది గ్రామంలో కొత్త, పాతపోలమ్మ సంబరాలు వైభవంగా ముగిశాయి. బుధవారం వేకువజామున అమ్మవార్ల అనుపోత్సవం ఘనంగా నిర్వహించారు. సంబరాలు జరిగిన ప్రాంతం, అమ్మవారి గుడులను జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పరిశీలించి, రథం వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారితో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్తరావల్లి ధనుంజయనాయుడు, బొంగు నాగభూషణ, అల్లాడ ప్రసాద్ ఉన్నారు.

ప్రారంభమైన పోలమ్మతల్లి ఘటాల తిరువీధి

బాడంగి: మండల కేంద్రం బాడంగిలో వెలసిన పోలమ్మతల్లి అమ్మవారి ఘటాల తిరువీధి బుధవారం వైభవంగా ప్రారంభమైంది. అమ్మవారి పండుగకు వారం రోజుల ముందుగా ఘటాలను తిరువీధిలో ఊరేగించడం ఆనవాయితీ. వచ్చే సోమవారం నుంచి మూడురోజులపాటు అమ్మవారి పండుగ నిర్వహించనున్నారు.

నేటినుంచి సింహాద్రి అప్పన్న సంబరాలు

బాడంగి: మండల కేంద్రంలో గురువారం నుంచి నాలుగు రోజుల పాటు సింహాద్రి అప్పన్న, ఇంటమ్మ తల్లి సంబరాలు నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు చెప్పారు. దేవరాపల్లి, కెల్లవారి కుటుంబాలు తమ పూర్వీకుల నుంచి సింహాద్రి అప్పన్నను ఇంటి ఇలవేల్పుగా కొలుస్తూ సంబరాలు చేస్తున్నారు. సుమారు 25 ఏళ్ల తరువాత తిరిగి సంబరాలు చేస్తుండడంతో ఏర్పాట్లు ఘనంగా చేశారు.

ఘనంగా సిర్లి ఎల్లమ్మ, పోతన్న జాతర

బొబ్బిలి: పట్టణంలో యాదవవీధిలో సిర్లి ఎల్లమ్మ, పోతన్న జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు ఎల్లమ్మను దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ముగిసిన పోలిపల్లి జాతర



రాజాం సిటీ: ఘటాన్ని మోస్తున్న సీఐ రవికుమార్



రాజాం: అగ్నిగుండం తొక్కుతున్న పోతురాజు

రాజాం సిటీ: గత నెల 24న నేత్రోత్సవంతో ప్రారంభమైన పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మంగళవారం అర్ధరాత్రి నిర్వహించిన ఘటోత్సవంతో ముగిసింది. కొండంపేట వనం గుడి నుంచి లంకలపల్లి కుటుంబీకులు మేళతాళాలతో అమ్మవారి ఘటాలను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చారు. అమ్మవారి ఘటాలను మోసేందుకు భక్తులు పోటీపడ్డారు. రాజాం టౌన్ సీఐ కె.రవికుమార్ అమ్మవారి ఘటాన్ని మోసి భక్తిభావం చాటుకున్నారు. తిరువీధిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

అగ్నిగుండ తొక్కిన భక్తులు

రాజాం: పట్టణంలో బస్టాండ్ ఆవరణంలో శిర్లి పోతన్న, ఎల్లమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా అగ్నిగుండం తొక్కే కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పోతురాజుతో పాటు భక్తులు ఈ గుండంలో కాలితో నడిచి ప్రదక్షిణలు చేశారు. ఏటా ఈ కార్యక్రమం శిర్లు సమయంలో నిర్వహిస్తుంటామని కమిటీ సభ్యులు శంకరరావు తెలిపారు.

నేడు పోలిపల్లి పైడితల్లి హుండీ ఆదాయం లెక్కింపు

రాజాం సిటీ: స్థానిక బొబ్బిలి రోడ్డులోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను గురువారం లెక్కించనున్నట్లు ఈఓ బీవీ మాధవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయశాఖ అధికారుల సమక్షంలో ఉదయం 10 గంటలకు హుండీలు తెరవనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే శంబంగిని సత్కరిస్తున్న ముస్లింలు

బొబ్బిలి రూరల్: బొబ్బిలికి చెందిన షేక్ అబ్దుల్ హమీద్‌కు వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు పట్టణానికి చెందిన హుదాముస్లిం మైనార్టీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఇప్పుడు ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి అవకాశాలు కల్పించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలంతా జగన్‌కు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హాజీపీరాభాషా, హుదా అధ్యక్షుడు మహ్మద్ రఫీ, ఇంతియాజ్, రజాక్, నౌషద్, రవూఫ్, జాఫర్, అజ్గర్, సయ్యద్ జాఫర్, బషీర్, ఖలీల్, ఏఎంసీ డైరెక్టర్ సాధిక్ ఉన్నారు.

ఆడపిల్లలను బతకనిద్దాం.. చదవనిద్దాం..



ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

తెర్లాం: ఆడపిల్లలను బతకనిద్దాం.. వారిని ఉన్నత చదువులు చదవనిద్దాం అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పిలుపునిచ్చారు. ఐసీడీఎస్ బాడంగి ప్రాజెక్ట్ సీడీపీఓ కె.రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు మండలంలోని నందబలగలో బుధవారం 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో ర్యాలీ చేపట్టి ఆడపిల్లలను బతకనిద్దాం, చదవనిద్దాం అంటూ నినాదాలు చేశారు. సమాజంలో ఆడపిల్లలంటే ఉన్న చులకన భావాన్ని పోగొట్టి వారిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే జోగులు ప్రచారం



రాజాం: రాజాంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: వైఎస్సార్‌సీపీ మద్దతుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కంబాల జోగులు కోరారు. పట్టణంలోని ఈశ్వరనారాయణ కాలనీ, బాబానగర్, వాసవీనగర్, బార్ అసోసియేషన్ తదితర ప్రాంతాల్లో బుధవారం ప్రచారం చేశారు. పట్టభద్రులంతా సీతంరాజు సుధాకర్‌కు మద్దతివ్వాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పొట్నూరు లక్ష్మణరావు, వంజరాపు విజయ్‌కుమార్, కలమట శంకర్, సూర్యం, గొర్లె నారాయణరావు, పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ లలితకుమారి పాల్గొన్నారు.

రేగిడి: వైఎస్సార్‌సీపీ తరఫున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల కన్వీనర్ వావిలపల్లి జగన్మోహనరావు అభ్యర్థించారు. మండలంలోని సోమరాజుపేట, అంబకండి, ఉంగరాడ తదితర గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. రేగిడి పీఏసీఎస్ అధ్యక్షుడు నెల్లి పెంటన్నాయుడు, ఎంపీటీసీ పాగిరి అప్పలనాయుడు, సర్పంచ్‌లు సవలాపురపు రమేష్‌నాయుడు, కరణం శ్రీనివాసరావు, ముయిద శ్రీనివాసరావు, గొర్జాన అప్పలనాయుడు, కెల్ల మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాం సీడీపీఓగా తోట కనకదుర్గ

రాజాం: ఐసీడీఎస్ శాఖ రాజాం సీడీపీఓగా తోట కనకదుర్గ బుధవారం విధుల్లో చేరారు. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ సీడీపీఓగా సీనియర్ సూపర్‌వైజర్ సిమ్మాలమ్మ బాధ్యతలు నిర్వహించారు. సీడీపీఓ కనకదుర్గ విశాఖపట్నం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన అనంతరం ఎమ్మెల్యే కంబాల జోగులును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాజాం క్లస్టర్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు మెరుగుపరిచేందుకు కృషిచేయాలని ఎమ్మెల్యే ఆమెకు సూచించారు.

సంక్షిప్తంగా..

వసతిగృహ విద్యార్థుల ధర్నా



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

బొబ్బిలి: వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం పట్టణంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాడు-నేడు పథకం కింద వసతిగృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, వార్డెన్లను, కుకింగ్ స్టాఫ్‌ను నియమించాలని, కాస్మొటిక్ చార్జీలు అందించాలని, సొంతభవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి బి.రవికుమార్ డిమాండ్ చేశారు.

9న యూత్ వర్క్‌షాపు

బొబ్బిలి: ఈనెల 9న విజయనగరంలో జరిగే ఉత్తరాంధ్ర జిల్లాల యూత్ వర్క్‌షాపును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను స్థానిక గంటి ప్రసాదం స్మారక భవనంలో బుధవారం విడుదల చేశారు. దేశంలో యువత అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, పోరాటాలపై ఈ వర్క్‌షాప్‌లో చర్చించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చిత్తశుద్ధితో సేవలందించాలి

రేగిడి: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎంపీడీఓ జి.కాశీవిశ్వనాథరావు సూచించారు. మండలంలోని ఉనుకూరు, పారంపేట గ్రామ సచివాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, చిత్తశుద్ధితో సేవలందించాలని సూచించారు. అలసత్వం వహించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వంగర: మండలంలోని బాగెంపేట, శ్రీహరిపురం సచివాలయాలను ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాలను పరిశీలించారు. స్పందన ఫిర్యాదుల పరిష్కారం, వలంటీర్ల పనితీరుపై ఆరాతీశారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

వంగర: పదో తరగతిలో విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించాలని ఎంఈఓ వై.దుర్గారావు సూచించారు. మండలంలోని కోణంగిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, జగనన్న గోరుముద్ద పథకం వంటకాలను పరిశీలించారు. విద్యాప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం జామి ఆదినారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

కోరిన వెంటనే ఉపాధిపనులు

సంతకవిటి: కోరిన వెంటనే ప్రతీ ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తున్నామని ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి అన్నారు. మండలంలోని కాకరాపల్లి, అప్పలఅగ్రహారం తదితర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. వేతనదారులకు పనులు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఈసీ మురళీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ రాంబాబు

మెంటాడ: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి రామ్‌నాథ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పారాదిలో ట్రాఫిక్ జామ్

బొబ్బిలి రూరల్: మండలంలో పారాదిలో బుధవారం ట్రాఫిక్ జామ్ నెలకొంది. కొత్తపోలమ్మ, పాతపోలమ్మ తల్లి సంబరాలు ముగింపు సందర్భంగా రోడ్డుపై గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. వేగావతి బ్రిడ్జికి రెండువైపులా వాహనాలు నిలిచిపోవడంతో వాహన చోదకులు ఎండలో ఇబ్బంది పడ్డారు. పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఆదానీ, అంబానీలకే మోదీ సేవలు



మాట్లాడుతున్న రైతుసంక్షేమ సంఘం, కాంగ్రెస్ నాయకులు

బొబ్బిలి: ఆదానీ, అంబానీలకే మోదీ సేవలు అందిస్తున్నారని, దేశ సంపద వారికి దోచిపెడుతూ పేద, మధ్యతరగతి వారిపై ధరల పెంపు భారం వేసి ఇబ్బంది పెడుతున్నారని రైతుసంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు మువ్వల శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక రైతుసంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు, ఎరువులు, పురుగుల మందుల ధరలు, నిత్యావసర ధరలు పెరగడంతో రైతులు, సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్పొరేట్లకు కొమ్ముకాసే మోదీ ప్రభుత్వానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదని మండిపడ్డారు. ధరల పెరుగుదలపై ఆందోళనలు చేపట్టనున్నట్లు చెప్పారు.

ఆర్కిటెక్చర్‌లో బొబ్బిలి విద్యార్థి ప్రతిభ

బొబ్బిలి: పట్టణానికి చెందిన వంగపండు వెంకట సాయి సూర్యప్రకాష్ జేఈఈ మెయిన్స్ ఆర్కిటెక్చర్ విభాగంలో 99.997 పర్సంటేజ్ సాధించి ప్రతిభ చాటాడు. మంగళవారం రాత్రి విడుదలైన ఫలితాల్లో ఓపెన్ క్యాటగిరిలో మంచి పర్సంటేజీ సాధించాడు. పలువురు ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు సూర్యప్రకాష్‌ను అభినందించారు.

చెత్తసంపద కేంద్రాల పరిశీలన

రాజాం: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పని తీరు మెరుగ్గా ఉండాలని ఎంపీడీఓ బాసూరీ శంకరరావు అన్నారు. బుధవారం మండలంలో పొగిరి, అంతకాపల్లి గ్రామాల్లో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. క్లాప్ మిత్రలు వద్ద వివరాలు సేకరించారు. కేంద్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేయడంతో పాటు గత్తంతో సేంద్రియ ఎరువులు తయారీచేయాలని, రైతులు వీటిని వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రకృతి సాగుతో పుడమికి మేలు



బొబ్బిలి రూరల్: నవధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రామభద్రపురం: ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేయడం ద్వారా పుడమితల్లికి మేలు జరుగుతుందని సచివాలయ వ్యవసాయ సహాయకులు అన్నారు. మండల కేంద్రంలోని రైతులకు ప్రకృతి సాగు విధానంపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. పంటక్షేత్రాలను పరిశీలించారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల భూసారం కోల్పోతుందని, కాబట్టి రైతులు రసాయన ఎరువులకు బదులు, సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు.

నవధాన్యాలతో పంటలకు మేలు

బొబ్బిలి రూరల్: నవధాన్యాలతో పంటలకు మేలు కలుగుతుందని ప్రకృతిసేద్యం ప్రతినిధి యు.శంకరరావు అన్నారు. మండలంలో జగన్నాథపురంలో బుధవారం ప్రకృతి సేద్యంలో పంటల సారం అనే అంశంపై ఆర్‌బీకేలో రైతులకు అవగాహన కల్పించారు. నవధాన్యాలంటే ఏంటి? వాటివల్ల పంటలకు ఏవిధంగా మేలు కలుగుతుంది, భూసారం ఎలా మెరుగుపడుతుంది తదితర అంశాలతో పాటు విత్తన గుళికల తయారీని వివరించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గెలుపునకు కృషిచేద్దాం..

- పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు

బొబ్బిలి రూరల్: వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి పార్టీ నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సోషల్ మీడియా పూర్తిస్థాయిలో కృషిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈనెల 2 నుంచి 12వ తేదీ మధ్య నియోజకవర్గంలోని ప్రతీ గ్రాడ్యుయేట్ ఓటరును కలవాలని, అవసరమైతే ఎమ్మెల్యే, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఇతరత్రా నాయకులు వెళ్లి ప్రచారం చేయాలన్నారు. దీనిపై 5వ తేదీన సమీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు మాట్లాడుతూ అందరం సమష్టిగా పనిచేసి, మన అభ్యర్థి విజయానికి కృషి చేద్దామన్నారు. తాను కూడా ప్రచారంలో పాల్గొంటానని, ప్రతి ఒక్కరూ వారిస్థాయిలో ప్రచారం విస్తృతం చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు మురళీకృష్ణ, మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, ఆర్థిక సంఘం మాజీ సభ్యుడు తూముల భాస్కరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ, గొలగాన రమాదేవి, శంబంగి వేణుగోపాలనాయుడు, శంబంగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలపై అసత్య ప్రచారం



మాట్లాడుతున్న సర్పంచ్ రమేష్‌నాయుడు, తదితరులు

రేగిడి: మండలంలోని సోమరాజుపేట గ్రామంలో ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరికలు జరిగాయంటూ పచ్చపత్రికలు ప్రచురించాయని, అయితే వారంతా టీడీపీ సానుభూతిపరులేనని, కొత్తవారు కాదని స్థానిక సర్పంచ్ సవలాపురపు రమేష్‌నాయుడు అన్నారు. గ్రామస్తులతో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీలో చేరికలపై పచ్చమీడియా తప్పుడు రాతలు రాస్తోందని మండిపడ్డారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని, ప్రజలంతా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. టీడీపీ నాయకులు తమ ఉనికి చాటుకునేందుకే ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల కన్వీనర్ వావిలపల్లి జగన్మోహనరావు అన్నారు. సోమరాజుపేటలో 80 శాతం మంది వైఎస్సార్‌సీపీకి మద్దతిస్తున్నారన్నారు. మండలంలో ఏ గ్రామంలో కూడా టీడీపీకి ఆదరణ లేకపోవడంతోనే ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. వారితో పాటు మాజీ సర్పంచ్ బూడి పైడినాయుడు, ఎంపీటీసీ పాగిరి అప్పలనాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.

ఠంచన్‌గా పింఛన్

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా సాగింది. బుధవారం తెల్లవారుజాము నుంచే వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అన్ని మండలాల్లో తొలిరోజు 90 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ పూర్తయిందని మండల పరిషత్ అధికారులు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



సంతకవిటి: బొద్దూరులో పింఛన్ల పంపిణీ పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఘునాథాచారి



రామభద్రపురం: చొక్కాపువీధిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న వలంటీర్



బాడంగి: ముగడకాలనీలో వృద్ధాప్య పింఛను అందజేస్తున్న వలంటీర్, గృహసారథులు